## గ్రీన్‌ఫీల్డ్ రైతులకు న్యాయం చేయాలి

హనుమకొండ చౌరస్తా, జనవరి 4 : గ్రీన్‌ఫీల్డ్ రైతులకు తగిన పరిహారం చెల్లించి న్యాయం చేయాలని గ్రీన్‌ఫీల్డ్ ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల జేఏసీ కన్వీనర్ రాంచందర్‌రావు కలెక్టర్‌ను కోరారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ నేతలు సంధ్యారాణి, స్వప్న, రాజిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. నాగ్‌పూర్ నుంచి అమరావతి వరకు వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు బహిరంగ మార్కెట్ రేటు ఇవ్వాలని కోరారు. చట్ట ప్రకారం తమకు నష్టపరిహారం మూడు రెట్లు కలపాలని డిమాండ్ చేశారు. టోల్ రుసుములో 70శాతం శాశ్వత వాటా భూములు కోల్పోయిన రైతులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు జేఏసీ నేతలు సతీశ్, వేణు, దేవేందర్‌రెడ్డి, రాజేందర్, మనోహర్‌రావు, సాంబయ్య, రాజు, మనోహర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, రఘుపతి, బాబురావు, శివకుమార్, సమ్మిరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్‌రావు

## అంధులకు ఆరాధ్యుడు లూయీ బ్రెయిలీ

**ఎంపీ కడియం కావ్య**

హనుమకొండ, జనవరి 4: అంధుల ఆరాధ్యుడు డాక్టర్ లూయీ బ్రెయిలీ అని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరిషత్‌లో తెలంగాణ అంధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నూనెల రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన లూయీ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలకు ఎంపీ హాజరయ్యారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 300గజాల స్థలంలో బ్లైండ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లో ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రక్తదానం చేసిన 10 మంది అంధులకు సర్టిఫికెట్లు ఇచ్చారు. వరంగల్ ఆర్డీవో విజయలక్ష్మి, హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లా సంక్షేమాధికారులు జయంతి, రాజమణి, చెన్నయ్య, ప్రమోద ఆస్పత్రి చైర్మన్ వెంకట్రామిరెడ్డి, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనితారెడ్డి, అంధుల సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా

**ఎమ్మెల్యే కడియం**

ధర్మసాగర్, జనవరి 4 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారం మండలంలోని రాయగూడెంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.20లక్షలతో గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల కేంద్రంలోని పోచమ్మతల్లి దేవాలయం నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.35లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ సదానందం ఆధ్వర్యంలో 19 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో అనిల్ కుమార్ పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## నేడు నగరానికి డిప్యూటీ సీఎం

హనుమకొండ, జనవరి 4 : వరంగల్ నగరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం పర్యటించనున్నారు. ఉదయం 11గంటలకు బేగంపేటలోని ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గాన బయలు దేరి మధ్యాహ్నం 2గంటలకు వరంగల్‌కు చేరుకొంటారు. 3గంటలకు సుప్రభ హోటల్ నుంచి నగరంలోని 15వ డివిజన్ మొగిలిచర్లకు బయలు దేరుతారు. అక్కడ 3.30 నుంచి సాయంత్రం 4గంటలకు విశ్వనాథపురం వద్ద 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు లేయింగ్ ఫౌండేషన్ స్టోన్ వేస్తారు. 4గంటల నుంచి 5.30 వరకు పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారు. 5.30 గంటలకు రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

**WANTED TELECALLERS**

★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

**వృద్ధాశ్రమము**

★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOTS FOR SALE**

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563<br>9182777961 | 9182777556 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# కార్మికులకు రూ.26వేల వేతనం చెల్లించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమేశ్
- బల్దియా ఎదుట కార్మికుల 48 గంటల నిరసన దీక్ష

వరంగల్, జనవరి 4 : మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన 48గంటల నిరసన దీక్షలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంతోపాటు ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 2016లో సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చినా పాలకులు అమలు చేయక కార్మికుల పొట్ట కొడుతున్నదని మండిపడ్డారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రూ. 16,500, ఆర్గన్ మలేరియా, హార్టికల్చర్ కార్మికులకు రూ.19వేలు కనీస వేతనంగా చెల్లించాలన్నారు. సీఐటీయూ కార్పొరేషన్ యూనియన్ నాయకులు ఉప్పలయ్య, బరుపట్ల మహేశ్, జన్ను ప్రకాశ్, సింగారపు బాబు, కృష్ణ, యాస బాబు, నవనీత, కోటేశ్వర్, సుశీల్, మైదం కుమార్, సంఘాల రాజు, రంజిత్, ఎర్ర నగేశ్, పాపయ్య, సుజాత, ప్రభ, సువర్ణ పాల్గొన్నారు.


నిరసన దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేశ్

## డిపాజిట్లు, ఆర్థిక అంశాలపై అవగాహన ఉండాలి

- పరకాల నియోజకవర్గంలో మహిళా డెయిరీ ఏర్పాటు
- రహదారి భద్రతపై పిల్లలకు అవగాహన
- కలెక్టర్ ప్రావీణ్య


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జనవరి 4 : డిపాజిట్లు, ఆర్థికపరమైన అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని అధికారులకు కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో సెర్ప్ సీసీలు, ఏపీఎంలు, డీపీఎంలు, జడ్‌ఎస్‌ఈసీ సభ్యులకు ఆర్థిక నియమాలపై శిక్షణ నిర్వహించారు. ప్రతి జిల్లా, మండల, ఆర్పీలు తమ పెట్టుబడుల ద్వారా పెట్టిన వ్యాపారాలు ఎలా ఉన్నాయో తనిఖీ చేయాలన్నారు. ప్రతి రిపోర్ట్‌ను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి వ్యాపార కేంద్రాలను సందర్శించి సలహాలు, సూచనలు చేయాలన్నారు. ప్రతి మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద సోలార్ పవర్ ప్రాజెక్టు, మండలానికి 350 మందిని ఎంపిక చేసి కుట్టుమిషన్ శిక్షణ ఇప్పించాలన్నారు. వీఈ–హబ్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలోని పరకాల నియోజకవర్గంలో మహిళా డెయిరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం మేరకు ఏ శాఖ వారు ఏం చేయాలో సూచనలు చేశారు. త్వరలో ఎన్‌డీసీసీఎఫ్ ద్వారా డెయిరీ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించి, వారిచ్చిన నివేదిక ప్రకారం డెయిరీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం కుసుమ'లో భాగంగా సౌరశక్తి ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం స్థలాలను త్వరలో గుర్తించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రిన్సిపాళ్లు, బాధ్యులతో కూడిన వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, ప్రతి రోజూ వారికి రహదారుల భద్రతపై ఒక సందేశం పంపిస్తామని, దాన్ని వారు పాఠశాలలో ఉదయం జరిగే అసెంబ్లీలో పిల్లలకు వివరిస్తారని తెలిపారు. ఈ నెలలో ప్రతిరోజు రహదారి భద్రతపై పిల్లలకు అవగాహన కల్పిస్తామన్నారు. పాఠశాల విద్యా కార్యక్రమంలో భాగంగా 9, 10వ తరగతి సిలబస్‌లో చేర్చితే మంచి ఫలితం ఉంటుందని వివరించారు. డీఎంహెచ్‌వో అప్పయ్య, డీఈవో వాసంతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీను, ఆర్టీసీ ఆర్‌ఎం భానుప్రసాద్, ఆర్ అండ్‌బీ ఈఈ సురేశ్, ఎన్‌హెచ్ ఈఈ మనోహర్, ఆర్టీవో వేణుగోపాల్, కాజీపేట, పరకాల ఏసీపీలు తిరుమల్, సతీశ్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## కొత్తకొండ జాతర పోస్టర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి, డిసెంబర్ 4 : కొత్తకొండ వీరభద్రస్వామి జాతర పోస్టర్‌ను శనివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొన్నంతో పాటు దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖకు స్వామివారి కల్యాణ మహోత్సవ శుభపత్రిక అందజేశారు. స్వామివారి కల్యాణానికి రావాలని ఆలయ ఈవో కిషన్‌రావు, అర్చకులు రాజయ్య, శ్రీకాంత్, వినయ్, శరత్‌చంద్ర ఆహ్వానించారు.

## ముగిసిన కుట్టు శిక్షణ తరగతులు

మడికొండ, జనవరి 4 : గ్రేటర్ 46వ డివిజన్ మడికొండలోని మున్సిపల్ భవనంలో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు మేనేజర్ ప్రభాకర్, సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పరికి సుధాకర్ హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో మునిగాల మౌనిక, ఎండీ మహ్మద్‌పాషా, కుమారస్వామి, రాజారాం, ట్రైనర్ అరుణ, పరికి రూప పాల్గొన్నారు.


సర్టిఫికెట్స్‌తో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు

## బంగారం చోరీ కేసులో రిమాండ్

ధర్మసాగర్, జనవరి 4 : బంగారం చోరీ కేసులో రూ. 2,22,500 విలువైన నగలను రికవరీ చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం పోలీసు స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. గల డిసెంబర్ 10న కాజీపేట మండలం కుమ్మరిగూడెంకు చెందిన కొత్తపల్లి స్వర్ణ–రవి దంపతులు కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరానికి వెళ్లారు. చర్చి బాత్‌రూమ్‌లో స్నానం చేసేటప్పుడు స్వర్ణ బంగారు పుస్తెలతాడు, నెక్లెస్, చైన్, కమ్మలు, వెండి పట్టీలు గోడపై పెట్టింది. తర్వాత బయటికి వచ్చి చూసే సరికి అవి కనిపించలేదని ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 3న ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బంగారు వస్తువులు చోరీ చేసిన ప్రకాశం జిల్లాకు చెందిన వంకాయలపాటి నరేశ్ అరెస్ట్ చేసి నగలను రికవరీ చేసి అతడిని కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు.

## నేడు రోడ్లపైకి ఎలక్ట్రిక్ బస్సులు

- ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి
- వరంగల్ ఆర్‌ఎం విజయభాను వెల్లడి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 4: రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా విస్తరిస్తున్న వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు తిరగనున్నాయి. హనుమకొండలోని హయగ్రీవాచారి కుడా గ్రౌండ్‌లో ఎలక్ట్రిక్ బస్సులను మంత్రులు ప్రారంభించనున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను తెలిపారు. ఉదయం 9 గంటలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారని, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్‌నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, తీన్మార్ మల్లన్న, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, పాడి కౌశిక్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి పాల్గొంటారని తెలిపారు.

## మద్యం మత్తులో ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య


నాగరాజు(ఫైల్)

శాయంపేట, జనవరి 4: మద్యం మత్తులో ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జరిగింది. ఎస్సై జక్కుల పరమేశ్ కథనం ప్రకారం.. శాయంపేటకు చెందిన నిమిషకవి నాగరాజు(25) మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం అర్ధరాత్రి మద్యం తాగి ఇంటికి వెళ్లాడు. తల్లి భాగ్యమ్మతో గొడవపడగా, ఆమె పక్కింటికి వెళ్లి పడుకుంది. శనివారం ఉదయం ఎంత పిలిచినా తలుపులు తీయలేదు. తలుపు సందులోంచి చూడగా రేకుల ఇంటి పైపునకు చీరెతో ఉరేసుకుని కనిపించాడు. పక్కింటివారు తలుపులు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా మృతిచెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సమ్మెలోనే సివిల్ సప్లయ్ హమాలీలు

- ఆగిన లారీలు.. నిలిచిన బియ్యం సరఫరా
- ఆందోళనలో రేషన్‌కార్డుదారులు
- జిల్లాలో 30 శాతం షాపులకే సరఫరా

హనుమకొండ, జనవరి 4 : సివిల్ సప్లయ్ హమాలీలు సమ్మెలోనే కొనసాగుతున్నారు. సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది. గోదాంలోనే లారీలు నిలిచిపోవడంతో రేషన్‌షాపులు, హాస్టళ్లు, అంగన్‌వాడీ సెంటర్లకు బియ్యం సరఫరా ఆగింది. హమాలీలు సమ్మెలో ఉండగా, రేషన్ డీలర్లు సైతం పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో సంక్రాంతి పండుగకు పస్తులుండే పరిస్థితి ఏర్పడనుందని పలువురు రేషన్‌కార్డుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 30శాతం షాపులకే రేషన్ బియ్యం సరఫరా అయ్యాయని సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు. హనుమకొండ ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో 45, పరకాల ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో 27మంది హమాలీలు మొత్తం 72 మంది సమ్మెలో ఉన్నారు. సెప్టెంబర్, అక్టోబర్‌లో ఒప్పందం చేసుకున్న ప్రకారం జీవో జారీచేయాలని హమాలీలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తెలిపిన ప్రకారం హమాలీలకు క్వింటాల్ బియ్యం లోడింగ్, అన్‌లోడింగ్‌కు రూ.26, దసరా పండుగ బోనస్‌గా ఒక్కొక్కరికి రూ.6,500, స్వీట్‌బాక్స్‌కు రూ.800, రెండు జతల కుట్టు కూళ్లుగా రూ.900 ఇస్తున్నారు. జిల్లాలోని మొత్తం 414 రేషన్‌షాపులు ఉండగా, వీటిలో 142 షాపులకు మాత్రమే రేషన్ బియ్యం సరఫరా అయినట్లు అధికారులు తెలిపారు.


హనుమకొండ: సమ్మెలో పాల్గొన్న హమాలీలు

**కొనసాగుతున్న హమాలీల సమ్మె**

పరకాల : సివిల్ సప్లయ్ గోదాముల్లో ఎగుమతి, దిగుమతి చేసేందుకు పెంచిన హమాలీ రేట్లను వెంటనే అమలు చేయాలని హమాలీ సంఘం నాయకుడు రాజు గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సివిల్ సప్లయ్ గోదాం ఆవరణలో హమాలీల నిరవధిక సమ్మె కొనసాగుతున్నది. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మచ్చ శంకర్, గడ్డం సురేశ్, మచ్చ సందీప్, బొచ్చు కృష్ణ, మహేందర్, భిక్షపతి, సర్వేశం పాల్గొన్నారు.

## బొగ్గు లారీలు అడ్డుకున్న రైల్వేయార్డు కూలీలు


బొగ్గు లారీలను అడ్డుకున్న కూలీలు

కమలాపూర్, జనవరి 4: మండలంలోని ఉప్పల్ రైల్వేయార్డు సమీపంలో బొగ్గు లారీలను నేతాజీ రైల్వే లోడింగ్, అన్‌లోడింగ్ యూనియన్ కూలీలు శనివారం రాత్రి అడ్డుకున్నారు. భూపాలపల్లి నుంచి బొగ్గు ఉప్పల్ రైల్వే యార్డుకు తరలించి ఎగుమతి చేసేందుకు టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఒప్పందం ప్రకారం డబ్బులు ఇవ్వడం లేదన్నారు. 27 రైలు వ్యాగన్ల లోడింగ్ డబ్బులు రూ.3లక్షలు చెల్లించాలని కూలీలు ఆందోళనకు దిగారు. 287మంది కూలీలకు డబ్బులు ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురి చేస్తుండటంతో ధర్నా చేశారు. దీంతో బొగ్గు లోడింగ్ నిలిచింది.

## ఆస్పత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

పరకాల, జనవరి 4 : వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణ శివారులో నిర్మిస్తున్న ఆస్పత్రిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే పరకాల చుట్టుపక్కల ప్రాంతాల నిరుపేదలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 148మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మరో 122మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

## ప్రవీణ్‌కుమార్‌కు విశిష్ట సేవా పురస్కార్

కాజీపేట, జనవరి 4 : రైలింజన్లకు తక్కువ ఖర్చుతో మరమ్మతులు చేసి, రైల్వేకు ఆదాయాన్ని పెంచినందుకు కాజీపేట రైల్వే డీజిల్ లోకో షెడ్డు కార్మికుడు ప్రవీణ్ కుమార్‌కు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్‌లో ఇటీవల విశిష్ట రైల్ సేవా పురస్కార్ అందజేశారు. షెడ్డులోని ఎలక్ట్రానిక్ ల్యాబ్‌లో ప్రవీణ్‌కుమార్ టెక్నీషియన్ గ్రేడ్–1గా విధులు నిర్వర్తిస్తున్నారు. రైలింజన్ల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ కార్డ్స్‌లో అంతర్గతంగా దొరికిన వస్తువులు, మార్కెట్‌లో అతి తక్కువ ధరకు దొరికే మరిన్ని కాంపోనెంట్స్‌తో ప్రవీణ్‌కుమార్ లోకోలకు చెందిన వివిధ రకాల ఎలక్ట్రానిక్ కార్డ్స్‌ను రిపేరు చేశారు. దీంతో రైల్వేకు రూ.2.73కోట్ల ఖర్చు తగ్గించారు.

## డీఈవో వేధిస్తున్నదని ఉద్యోగి ఆందోళన

*శబరిమలై వెళ్లకుండా అడ్డుకుంటోందని నిరసన*

హనుమకొండ చౌరస్తా, జనవరి 4: శబరిమలైకు వెళ్లకుండా డీఈవో వాసంతి ఇబ్బందులకు గురిచేస్తోందని అయ్యప్ప మాల ధరించిన సీనియర్ అసిస్టెంట్ కవిత డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం రాత్రి అయ్యప్ప భక్తులతో కలిసి ఆమె డీఈవో ఆఫీస్ ఎదుట నిరసనకు దిగారు. శబరిమలైకు వెళ్లకుండా డీఈవో తనను పని పేరుతో అడ్డుకున్నట్లు ఆరోపించారు. పోలీసులు చేరుకుని సముదాయించే యత్నం చేశారు. ఆమె మాట్లాడుతూ తాను అయ్యప్పమాల వేసి 41 రోజులవుతున్నదని, శనివారం ఉదయం 2గంటలకు శబరిమలైకు వెళ్లాల్సి ఉండగా సెలవు ఇచ్చినట్టే ఇచ్చి డీఈవో పని పూర్తి చేసి వెళ్లాలని హుకుం జారీ చేసిందన్నారు. ఇరుముడి గుడిలో పెట్టొచ్చానని, తాను వెంటనే వెళ్లాలని సీసీకి చెపితే సూపరింటెండెంట్‌కు చెప్పి వెళ్లాలన్నారని పేర్కొన్నారు. డీఈవో ఆఫీస్‌లో జరిగే ఆందోళన సీసీ కెమెరాలో చూసిన డీఈవో ఏం జరుగుతుందోనని టైపిస్టుకు ఫోన్‌చేసి తెలుసుకుంటున్నారని ఆరోపించారు. రాత్రి 8గంటల వరకు ఆఫీసులోనే ఉండేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సీఐ సంతోష్‌పై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు, జనవరి 4 : సీఐ సంతోశ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం నల్లబెల్లి మండలం నందిగామ కు చెందిన తేజావత్ సమ్మయ్య నాయక్ డీజీపీకి రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేశారు. సమ్మయ్యనాయక్ శనివారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, సీఐ సంతోశ్ తన చాంబర్‌లోకి పిలిపించుకొని 'నిన్ను లోపలికి ఎవరు రానిచ్చారు. ఇతడిని ఫొటోలు తీసి బయటకు పంపి గేట్లు వేయండి. పోలీస్ స్టేషన్‌లో మళ్లీ కనపడితే కేసులు పెట్టండి.' అంటూ హేళనగా మాట్లాడుతూ కోపం ప్రదర్శించారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన బిడ్డను అవమానపర్చిన సీఐపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీజీపికి ఫిర్యాదు చేశారు.

## కాజీపేటలో మృతదేహం లభ్యం

కాజీపేట, జనవరి 4 : పట్టణంలోని నిట్ కళాశాల ఎదురుగా ఉన్న డ్రెయినేజీలో వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైంది. నిట్ ఎదురుగా ఉన్న మురుగు కాల్వలో పడి మరణించిన వ్యక్తి హనుమకొండకు చెందిన రడం సాంబయ్యగా గుర్తించినట్లు తెలిపారు. మృతుడు నిట్‌లో ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నట్లు చెప్పారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి బంధువుల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

## కేంద్ర సంఘం నేతలను కలిసిన టీఎన్జీవోలు


హనుమకొండ, జనవరి 4 : టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవోస్ భవన్‌లో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యదర్శి బైరి సోమ య్యా, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, జిల్లా గౌరవాధ్యక్షుడు శ్యామ్‌సుందర్, కేంద్ర సంఘం నేతలు రామునాయక్, కొండల్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్, శైలజ పాల్గొన్నారు.

## నాగారంలో పోలీసుల కార్డన్ సెర్చ్

హసన్‌పర్తి, జనవరి 4 : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కాజీపేట ఏసీపీ తిరుమల్ అన్నారు. నాగారంలో ఏసీపీ ఆధ్వర్యంలో హసన్‌పర్తి, కమాలాపూర్, ఎల్కతుర్తి సీఐలు చేరాలు, హరికృష్ణ, పులి రమేశ్ పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మత్తు పానీయాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్స్, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు.

## ఆంక్షలు లేకుండా రైతు భరోసా ఇవ్వాలి

**బీఆర్‌ఎస్ జిల్లా నేత చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి**


వెంకటేశ్వర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జనవరి 4 : రైతు భరోసా నిధులు ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బీఆర్‌ఎస్ జిల్లా నేత వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. మ్యానిఫెస్టోలో రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ మొత్తాన్ని తగ్గించడం, కొందరికే పరిమితం చేయాలని చూడడం సరికాదన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరీకరించాలని విప్లవాత్మకమైన ఈ పథకానికి రూపకల్పన చేశారన్నారు. జీవనోపాధి కోసం రైతులు తమ పాస్‌పుస్తకంతో ఐటీ కట్టి వ్యవసాయ యంత్రాలు కొనుక్కొని జీవనం సాగించే వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పకుండా చూడాలని, ఎలాంటి డిక్లరేషన్ లేకుండా రెండు సీజన్లకు డబ్బులు జమ చేయలన్నారు.

# ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మతు చేయాలి

- సమగ్ర పారిశుధ్య నిర్వహణకు ప్రజల భాగస్వామ్యం అవసరం
- నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే


దెబ్బతిన్న ఓపెన్ జిమ్ పరికరాలు పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, జనవరి 4 : పార్కుల్లోని ఓపెన్‌జిమ్‌ల పరికరాలకు వెంటనే మరమ్మతు చేయాలని బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె డాక్టర్స్ కాలనీ, టెలీకం కాలనీ, ఎల్బీనగర్ పార్కుల్లోని ఓపెన్ జిమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మరమ్మతుల అంచనాలను వెంటనే సిద్ధం చేసి పంపించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కుల్లో వెలుతురు ఉండేలా లోపలి వైపు గోడలకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. మొక్కలు ఎక్కువగా పెంచాలన్నారు. సమగ్ర పారిశుధ్య నిర్వహణకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. కిషన్‌పుర, 49వ డివిజన్‌లోని రెవెన్యూ కాలనీ ప్రజలతో ఆమె మాట్లాడారు. సమగ్ర శానిటేషన్ మోడల్‌గా 6, 49 డివిజన్లను ఎంపిక చేశామన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. కాలనీ వాసులు, అపార్ట్‌మెంట్ వాసులు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. మోడల్ శానిటేషన్ డివిజన్లలో రోజూ తడి చెత్త సేకరించి బయో కంపోస్ట్ యూనిట్లకు పంపిస్తామని, వారంతో రెండు రోజులు మాత్రమే పొడి చెత్త సేకరిస్తామన్నారు. తడి చెత్తను ఎరువుగా చేయడానికి బల్దియా ఆధ్వర్యంలో 10 బయో కంపోస్ట్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ సెంటర్‌లోని బల్దియా గెస్ట్‌హౌస్‌లో 10 టన్నుల సామర్థ్యం కలిగిన బయో కంపోస్ట్ యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్‌లో ఆమె వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసీసీసీకి సంబంధించిన జీఐఎస్ మ్యాపింగ్ పనితీరును పరిశీలించాలని, ప్రతి కాంపోనెంట్స్ పనిచేసేలా స్మార్ట్‌సిటీ ప్రతినిధులు పర్యవేక్షించాలన్నారు. గ్రేటర్‌లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనుల గురించి ఎస్‌ఈని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనరేట్ నుంచి ఎంజీఎం దవాఖాన వరకు ఆక్రమణల తొలగింపుపై ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీంద్ర రాడేకర్‌ను అడిగి తెలుసుకున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ డీపీఆర్ నవీకరణ త్వరగా పూర్తిచేసేలా చూడాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్ ఏనుగుల మానస, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, హార్టికల్చర్ అధికారులు రమేశ్, లక్ష్మారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అనిల్, సంపత్‌రెడ్డి, ఐటీసీ ప్రతినిధి పవన్, ఏఈ నరేశ్, హెచ్‌ఏ ప్రిన్సీ అనూహ, ఎస్‌ఈ ప్రవీణ్‌చంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, ఏసీ ఇర్షాద్, స్మార్ట్‌సిటీ ప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.